రాష్ట్ర పోటీలకు శ్రీకాకుళం జట్టు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం శ్రీకాకుళం జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక జరిగాయి. ముఖ్యఅతిథిగా మల్లా భద్రయ్య, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు టి.చిట్టిబాబు, టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు పి.తవిటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు, న్యాయ నిర్ణేతలుగా పి.సునీత, ఎం.దామోదర్, రామయ్య, షాజహాన్ వ్యవహరించారు. బాలుర జట్టు టి.వెంకటేష్, కె.జయంతి (పలాస), టి.అభి రామ్, డి.భార్గవ్ (ఎం.జె.పి.ఎస్.పేట), బాలికల జట్టు పి.శ్రావణి, వై.వరలక్ష్మి, ఎస్.దివ్య (పలాస), ఆర్.పవిత్ర (కవిటి అగ్రహారం) ఎంపికైనట్లు జిల్లా టెన్నికాయిట్ సంఘం కార్యదర్శి ఎస్.వి.జోగారావు తెలిపారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

వామపక్ష నాయకులు డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నష్టాల సాకుతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేయాలని బీజేపీ పాలకులు ప్రయత్నాలు చేయడం ఆంధ్రులను అవమానపరచడ మేనని విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక, రైతు ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద వామపక్ష, కార్మిక సంఘ, ప్రజా సంఘాల నాయకులు నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందని, అందులో భాగంగానే విశాఖ స్టీల్‌ను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని దీన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. సొంత గనులు కేటాయిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ లాభాలబాటపడుతుందని ఆ దిశగా పాలకులు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో పోరాడి విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు పరంచేస్తే సహించేది లేదని ఎంత పోరాటాలకైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్నా. శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు కోనారి మోహనరావు, తేజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

వ్యవసాయక విప్లవ సాధనలో వేలాది మంది అమరులయ్యారు

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల

విశాలాంధ్ర - మందస : కామ్రేడ్ కుమారన్న పీడిత తాడిత ప్రజల కోసం మూడు దశాబ్దాల అడవుల్లో ఆయుధం పట్టుకొని సాయుధ పోరాటం నడిపారని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మంగళవారం మండలంలో కొండలోగాంలో కామ్రేడ్ కుమారన్న, సీతారాముల 26వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కుమారన్నను బూటకపు ఎన్‌కౌంటర్ పేరుతో ఆయన ఉద్యమ సహచరులు సీతారాములను పాలకులు కల్చి చంపారని, 50 ఏళ్లగా దేశంలో నక్సల్ బరి శ్రీకాకుళం, గోదావరి లోయ దండ కారణ్యం మధ్య భారతం అనేక ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్ పేరుతో ప్రభుత్వం వేలాది మందిని హత్య చేసిందని అన్నారు. హత్యలతో విప్లవోద్యమాల్ని ఆపలేరని చరిత్ర రుజువు చేసిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి యంత్రాంగాన్ని అన్ని రకాలుగా వాడుకొని అధికారం చేపట్టారన్నారు. బిజెపి మోడి దైవదూతని దేవుడు పంపిన బిడ్డని అనేక రకాల తప్పుడు ప్రచారాలు చేసి ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టించాలని చూశారన్నారు. ఉత్తరాధి ప్రాంతంలో ఈ రోజుకు ప్రభుత్వాలను వ్యతిరేకించే వాళ్ల ఇంట్లో బుల్డోజర్‌తో కూల్చి వేస్తూ మతం, పాసిస్టు పాలన కొనసాగుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇక్కడ ప్రజల ప్రయోజనాల్ని తాకట్టు పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలు కోసం, ప్రత్యేక హెూదా, వెనుకబడ్డ ఉత్తరాంధ్ర రాయలసీమలకు ప్రత్యేక రక్షణ, విశాఖ ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముందుగా కామ్రేడ్ కుమారన్న, సీతారాముల చిత్రపటాలకు లిబరేషన్ సీనీయర్ నాయకుల మధ్య మల్లేశ్వరరావు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిర దానేష్‌లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌యు జిల్లా కన్వీనరు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, సోమేశ్వరరావు, రామారావు, బంగ్లాకుమార్‌లు పాల్గొన్నారు.

సాహిత్యం ఉన్నంత వరకు విశ్వనాథ బ్రతికే ఉంటారు

విశాలాంధ్ర - కవిటి : సాహిత్యం ఉన్నంతవరకు విశ్వనాథ సత్యనారాయణ బ్రతికే ఉంటారనీ హెచ్‌ఎం బెందాళం మల్లేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి జ్ఞానపీఠ పురస్కారం తన రచన ద్వారా తెచ్చిపెట్టిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బెందాళం మల్లేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ధృవతార వంటి వారనీ విశ్వనాథ సత్య నారాయణ అని కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయులు పార్నంది భగవతి కృష్ణ శర్మ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మహాకవి విశ్వనాథ వారు తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు బ్రతికే ఉంటారని కొనియాడారు.విశ్వనాథ సత్యనారాయణ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, కృష్ణారావు, వాసుదేవరావు, గిరిబాబు, అరుణ కుమారి, రాధిక, జ్యోతి కుమారి, శ్రీరాములు నాయుడు, నాగరాజు, లచ్చయ్య, పద్మిని సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : గిరిజన సాధికారతే ధ్యేయంగా ఎస్టీ కేటగిరీలో ఉన్న వాళ్లకి కొత్తగా నిర్వహించిన పథకాన్ని అరుహులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా హెల్త్ డిపార్ట్మెంట్ సబ్ యూనిట్ ఆఫీసర్ జె కూర్మనాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో పెద్దసాన పంచాయతీ, కండిక పేట గ్రామంలో మంగళవారం పీఎం జన్ మన్ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సాధికారతే ధ్యేయంగా ఎస్టీ కేటగిరీలో ఉన్న వాళ్లకి కొత్తగా రేషన్ కార్డులు, నూతన ఇల్లు ఇవ్వడానికి ఎన్డీఏ ప్రభుత్వం 24 వేల కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ పథకం పై అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం అర్హులైన వారి దగ్గర నుండి వినతి పత్రాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ నారాయణరావు, ఏపీఎం ప్రసాదరావు, ఏవో సిహెచ్ రమణమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పవన్ సాయి, ఈవో అప్పారావు, పంచాయతీ సెక్రెటరీ కె చంద్రావు, సచివాలయ సిబ్బంది, కోట శివరామరాజు, బడగల బైరాగిదాస్, ఎండ భీమారావు, అల్లో తులసి, చమల్ల వినోద్ కుమార్, బొడ్డుపల్లి అమ్మి నాయుడు, బదగల మౌళి తదితరులు పాల్గొన్నారు.

చింతాణి అమ్మవారికి బంగారం బహూకరణ

విశాలాంధ్ర - కవిటి : ఉద్దానం ఆరాధ్య దైవం, కవిటిలో వెసిన చింతామణి అమ్మవారికి కవిటి గ్రామానికి చెందిన జక్కం నరసింహమూర్తి కుటుంబ సభ్యులు తులం బంగారంతో చేసిన సతుమానం, పుస్తెలు, కప్పులు, గొట్టాల ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ మాటాడుతూ తమ కుమార్డు హేమారావు విదేశాల్లో ఉంటున్నాడు. అతని మొక్కును ఈ రోజు గ్రామ ప్రజల సమక్షంలో తీర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పాండవ చంద్రశేఖర్, బి.రమేష్, ఆరంగి. మధు, బి.వెంకటేశ్వరరావు, బి.కామరాజు, ఆరంగి.రాజు, బి.చక్రి, వి.రంగారావు, బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర గుంతల పూడ్చివేత

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో గోపినాథపురం రైల్వే గేటు రహదారిలో ప్రమాద కరంగా ఉన్న గొంతులను మంగళవారం పూడ్చి వేశారు. వివరాల్లోకి వెళితే... ఇటీవలే మూలపేట పోర్ట్ పనులు కోసం టిప్పర్లతో పెద్దపెద్ద రాళ్లను తరలించిన క్రమంలో ఈ రహదారి పూర్తిగా గుంతల గుంతలుగా మారింది. ఇటీవలే వర్షాలు కురవడంతో కొన్ని నెలలుగా ఆ రహదారిలో గుంతలలో నీరు నిల్వ ఉండిపోయి అటువైపుగా ప్రయాణించే పాఠశాల విద్యార్థులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన షిరిడి సాయి ఐటీఐ కళాశాల డైరెక్టర్ సత్తారు మన్మధరావు తన మంచి మనసుతో,స్వభావంతో రెండు ట్రాక్టర్ల క్రషర్ ఆ గుంతలలో పోయించి దగ్గరుండి చేయించారు. అయితే ఆయన గతంలో కూడా జయకృష్ణ పురం కు వెళ్లిన దారిలో తన సొంత డబ్బులతో స్ట్రీట్ లైట్స్ ను వేయించారు. తన సొంత ఖర్చుతో గుంతలను పూడ్చివేసి అటువైపుగా వెళ్లే ప్రయాణికులకు తాత్కాలిక పరిష్కారం చేసిన మన్మధరావు కు పలువురు అభినందనలు తెలిపారు.

అచ్చుతాపురం సెజ్ బాధితుడుకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం మహాసింగి పంచాయతీకి చెందిన కొండాల నారాయణరావు ఇటీవల జరిగిన అచ్చుతాపురం సెజ్ ప్రమాదం లో త్రీవంగా గాయపడ్డారు. ఆయనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి లక్ష రూపాయలు పార్టీ తరపున మంగళవారం మాజీ డిప్యూటీ సీఎం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణందాస్ వారి కుటుంబానికి చెక్కును స్వయంగా వడ్లపూడి గ్రామానికి వెళ్లి అందజేశారు. ప్రజలు కష్ట కాలంలో ఎల్లప్పుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయనతోపాటు డిఎల్‌డిఏ అధ్యక్షులు నక్క తులసీదాస్, ఆ పార్టీ నేతలు పల్లి కృష్ణ, కురిటి రంజిత్, పారసెల్లి తేజేశ్వరరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల వైఖరి మార్చుకోవాలి అంటూ నిరసన

విశాలాంధ్ర - టెక్కలి : ఏఎన్‌ఎంల వైఖరి మార్చుకోవాలని ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మండలంలో కే కొత్తూరు పిహెచ్సి వద్ద మంగళవారం మండల ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం టెక్కలి గ్రామ సచివాలయం-3 పరిధిలో ఆశా వర్కర్ సనపల సరస్వతి ఆత్మహత్యానికి పాల్పడిందని, దీనికి కారణం ఏఎన్‌ఎం లు వేధింపులేనని తెలిపారు. ఆశ వర్కర్లపై వేధింపులకు పాల్పడిన ఏఎన్‌ఎం ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఎన్‌ఎంల వైఖరి మార్చుకోవాలని నినాదాలు చేస్తూ పీహెచ్సీ డాక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్ ఈశ్వరరావు, మండల ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పొగురుతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - కవిటి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ అధికారులతో మాట్లాడి పొగురు తీసే (వరద నీరు సముద్రం కు మళ్లింపు) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జెసిబి తో పనులు ప్రారంభించగా ఆ పనులకు ఎమ్మెల్యే అశోక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముంపునకు గురైన పంట పొలాల్లో నీటిని త్వరితగతిన తొలగించడానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే అశోక్ కృషి అభినందనీయమని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కామరాజు, వేణు, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇద్దివాని పాలెం గ్రామం వద్ద పొగరు తీసే కార్యక్రమాన్ని తహసిల్దార్ మురళీమోహన్ , ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ఎన్ గుణవతి, వీఆర్వో దివాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - టెక్కలి : జిల్లా కేంద్రంలో ఈనెల 22వ తేదీన జరగనున్న ఏపీటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సహాఅధ్యక్షుడు బలగ శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలో పలు ఉన్నత పాఠశాలలను ఫెడరేషన్ బృందంతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం పోలవరంలో ఉపవిద్యాశాఖ అధికారి విలియమ్స్ తో కలిసి ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సభ్యులు, పలువరు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

60 మంది గర్భిణీలకు నారాయణసేవ చేసిన సత్యసాయి మందిరం

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వున్న 60 మంది గర్భిణీ మహిళలకు మంగళవారం నరసన్నపేట మారుతీనగర్-1 వీధిలో వున్న శ్రీ భగవాన్ సత్యసాయి మందిరం నారాయణ సేవ అంద చేశారు. ప్రతీ నెల 9వ తేదీన ఈ ఆరోగ్య కేంద్రం వద్ద బాబా మందిరంలో వంటలు చేసి, గర్భిణీలకు నారాయణ సేవ జరుగుతుందని జిల్లా మహిళ సేవాదళ్ కో-ఆర్డినేటర్, ఎం.అమ్మాయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్, ఎం.ఎల్.నాయుడు, జామి రామకృష్ణ, ఆర్.నిర్మలతో పాటు సేవాదళ్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం : డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : దానాలు అన్నిట్లోనూ అన్నదానం మహాదానంతో సమానం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎస్ఎం పురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

వరద బాధితులకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణ మూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని కిళ్ళాం పంచాయితీలో వరద బాధితుల కోసం సర్పంచ్, ఆర్.బోడిరామన్న ఆధ్వర్యంలో సేకరించిన రూ.50వేలను సి.ఎం.రిలీఫ్ ఫండ్‌కు చెక్కును ఎమ్మెల్యే, రమణమూర్తికి అందచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ ఆపదలో కొట్టుమిట్టాతున్న వరద బాధితులకు మానవతాధృక్పధంతో ప్రతీ ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. వరద బాధితుల సహాయార్ధం సి.ఎం.రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు సేకరించి, అందచేయాలని, కిళ్ళాం ప్రజానీకానికి ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు తరపున ఎమ్మెల్యే, రమణమూర్తి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పొట్నూరు సత్యన్నారాయణ, గ్రామస్థులు, ఆర్.నరసింహ మాస్టర్, టి.శ్రీనివాసరావు, టి.బలరాం, పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి: శరత్ కుమార్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు తన ఇంటి గోడను కోల్పోయి నిరాశ్రయుడైన సంతోష్ బిశ్వాల్ బాధిత కుటుంబానికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రజా ప్రతి నిధులు, అధికారులతో మాట్లాడి కృషి చేయనున్నట్లు బీజేపీ పార్టీ పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ అన్నారు. మెళియాపుట్టీ మండలం, జగన్నాధపురం పంచాయితీ గంగరాజపురం గ్రామానికి చెందిన సంతోష్ బిస్వాల్ ఇంటి గోడ ఇటీవల కురుస్తున్న వర్షాలకు సోమవారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ మంగళవారం నాడు గ్రామానికీ వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి గోడ ఎలా పడిపోయింది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు మంజూరుకు ప్రభుత్వానికి నివేదించాలని తహసిల్దార్ వారికి ఫోన్లో నివేదించినట్లు పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ తెలిపారు. ఆయనతోపాటు బిజెపి పార్టీ మండలధ్యక్షులు నక్క వెంకటరమణ, జిల్లా కార్యదర్శి సలాన రాఘవరావు, వనజంకి రమేష్, కూటమి నాయకులు చక్రి, పోలునాయుడు తదితరులున్నారు.

అంతకాపల్లి రోడ్డును మంజూరు చెయ్యండి

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో ఉన్న అక్రారాపల్లి పంచాయతీ పరిధిలో గల శ్రీకూర్మ గ్రామంలో ఇస్కాన్ మందిరం కలదు. ఈ గ్రామంలో రాధాకృష్ణ స్వామివారి మందిరం ఉన్న ఈ ఇస్కాన్ టెంపుల్ కు పక్క రాష్ట్రాల నుండి మన రాష్ట్రం నుండి అనేక ప్రాంతాల నుండి రాధాకృష్ణ స్వామీని దర్శించుటకు ప్రతిరోజు వందల సంఖ్యలలో భక్తులు వస్తూనే ఉంటారు. అందువలన రోడ్డు సౌకర్యం లేనందున గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జగనన్న ప్రభుత్వ హయాంలో పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి ఇస్కాన్ టెంపుల్ కు టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని ఇస్కాన్ టెంపుల్ లో గల కూర్మ గ్రామం నుండి అంతకాపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డును కోటి రూపాయలతో టూరిజం అభివృద్ధి పేరుతో 15 .03.2024 సంవత్సరంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా కూర్మ గ్రామం నుండి అంతకాపల్లి వరకు బీడీ రోడ్డును మంజూరు చేయడం జరిగింది. 2024 సం"లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఈ పనులు నిలుపుదల చేయడం జరిగింది. మిగిలిన ఈ రోడ్డు అంతకాపల్లి నుంచి అక్కరాపల్లి.. కిట్టాలపాడు మెయిన్ జంక్షన్ రోడ్డు అనగా (శ్రీముఖలింగం వెళ్లే దారి జంక్షన్) వరకు ఈ ప్రభుత్వం బీ టి రోడ్లను మంజూరు చేసి టూరిజం ప్రాంతం కింద అభివృద్ధి చేయాలని హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వెంకట రామకృష్ణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏవి సురేష్, మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి లోకలాపు ప్రసాద్ కిట్టాలపాడు ఉప సర్పంచ్ ఉజ్జాన కృష్ణారావు నడిమింటి కృష్ణారావు కొండ రాగులు సర్పంచ్ మోకళ్ళ చిన్నయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల రామారావు, లోకలాపుశ్రీనివాసరావు, హిరమండలం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వెలమల బాలరాజు, శ్రీరామ వెంకట్రావు, తదితరులు మంగళవారం కోరారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - సోంపేట : 8, 9 తారీఖుల్లో సోంపేట మండలంలో కురిసిన ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల వరి పొలాలు ఎగువ ప్రాంతం నుంచి నీరు సముద్రానికి చేరే మార్గంలో పంట పొలాలను గొల్లగండి, ఋషికుడ్డ బీలను ఆనుకొని ఉన్న పంట పొలాల్లో వరి పంట సుమారుగా 100 ఎకరాలు పాక్షికంగాను, పూర్తిగాను నీట మునిగి ఉంది. ఇద్దివానిపాలెం వద్ద సముద్రంలోకి నీరు వేగంగా చేరితే ముంపు రెండు మూడు రోజుల్లో తగ్గితే గాని పంటలకి ఎటువంటి నష్టం ఉండదని మండల వ్యవసాయ అధికారి అభిప్రాయపడ్డారు. అయితే ముంపు తగ్గిన తర్వాత బూస్టర్ మోతాదు ఎరువు యూరియా 20 కేజీలు, పొటాష్ 20 కేజీలు కలిపి ఎకరానికి వేయాలి, అలాగే నీరు తగ్గిన వెంటనే పురుగులు తెగుళ్ళ ఉధృతి పెరిగే అవకాశం ఉంది గనుక గమనించి సరైన చర్యలు చేపట్టాలని సూచించారు. సందర్శన లో గ్రామ రెవెన్యూ అధికారులు ఢిల్లీరావు, కవిటి వ్యవసాయ సహాయకులు హరీష్, భారతి రైతులు నిట్ట గోపాల్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న శ్రీ కళ్యాణి స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయవాడ వద్ద ఉన్న బుడమేరు వాగు నీటి ప్రవాహం వల్ల నీట మునిగి ఆతలాకుతమైన ప్రజలకు నగదు సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. టీవీ, వార్తా పత్రికలు ద్వారా చూసిన శ్రీ కళ్యాణి స్కూల్ విద్యార్థులు మంగళవారం కవిటి పంచాయతీ లోని కవిటి, గొంద్యాల పుట్టుగ, ప్రగడపుట్టుగ, కవిటి కాలనీ పరిసర ప్రాంతాల్లో తమ వంతు సహాయంగా ఇంటింటా తిరుగుతూ కొంత నిధి సేకరించి ఈ సేకరించిన నిధిని జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని నిరాశ్రయులైన ప్రజలకు చేరేటట్లు తమ వంతు సహాయం చేస్తామని కళ్యాణి స్కూల్ అడ్మిన్స్ట్రేటర్ రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి తెలియజేశారు. అంతేకాక ప్రతి ఒక్క విద్యార్థి దీనిలో భాగస్వాములు అయ్యేటట్లు ప్రతి ఒక్క విద్యార్థి ఇంటిలో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటే అన్ని పది రూపాయలకు తక్కువ లేకుండా నిది సేకరించాలని పిలుపునివ్వడంతో విద్యార్థులు మంగళవారం సాయంత్రం కవిటి పురవీధుల గుండా తిరుగుతూ నిధి సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, సరస్వతి, శ్రీదేవి, అమూల్య, శ్రావ్య, భానుమతి, శ్రావణి, రాముతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఐలమ్మ వర్ధంతి

విశాలాంధ్ర - సోంపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, రజకజాతి సింహం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక రజక సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో సోంపేట రజక సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి ధర్మారావు, పట్టణ వైస్ చైర్మన్ నిమ్మాడ సత్యం, సెక్రటరీ రంజిత్, లోకు, దేవేంద్ర ఘనంగా నివాళులర్పించారు.

గిరిజన సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము, కౌలు రైతు సంఘం పిలుపు మేరకు మండలంలో మేఘవరం సచివాలయం అధికారులు కు రైతు, గిరిజన సమస్యలు పై మెమోరండం సమర్పించారు. గత ప్రభుత్వం అడ్డుకొండ రెవిన్యూ గ్రూపులో భూములు సర్వేజరుపలేదని, గిరిజనేతరుల ఆక్రమణలకు గురయ్యాయని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. జక్కరపేట గ్రామానికి మంజూరు అయిన రోడ్ పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. ప్రాథమిక విద్యకు, వైద్యానికి గిరిజనులను దూరం చేస్తున్నారని ఆరోపించారు. డ్రైనేజ్, త్రాగేందుకు శుద్ధ జలాన్ని గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. కౌలు రైతులకు, పేద రైతులు కు కార్డులు ఇచ్చి బ్యాంకు ఋణాలు ఇప్పించాలని కోరారు. రైతుసంఘం నాయకులు బొంతు అప్పారావు, బగాది వాసుదేవరావు, రవి, గిరిజనులు పాల్గొన్నారు.

వంశధార నదికి రూరల్ మండలం పొన్నాం వద్ద గండి

ఎమ్మెల్యేకు విన్నవించిన గ్రామస్తులు...

యుద్ధ ప్రాతిపదికన రక్షణ గట్టు నిర్మాణం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగి వరద ఉధృతి వచ్చి తమ పంట పొలాలు నీట ముంపునకు గురవుతుంటే బిక్కుబిక్కుమంటూ బతుకు వెళ్లదీసుకునే వాళ్లం. ఇది గత 20 ఏళ్ల సంది గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి... కానీ ఇప్పుడు ప్రజల సమస్యకు పరిష్కారం చూపే నాయకుడొచ్చాడు అతడే శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం రూరల్ పొన్నాం పంచాయతీలో వంశధార నదికి ఆనుకొని ఉన్న బోనగట్టు వంశధార నదిలో వరద ప్రవాహం కారణంగా కోతకు గురైంది. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దొంగలు ఇక్కడ అక్రమ ఇసుక ర్యాంపు నిర్వహణకు బోనగట్టును కొంతమేర తొలగించారు. నదిలోకి నేరుగా ర్యాంపును ఏర్పాటు చేసుకొని ఈ ప్రాంతంలో ఇసుకను యధేచ్ఛగా అక్రమంగా తరలించేవారు. ఇదే అదునుగా గట్టును తొలగించే సమయంలో ఆ గట్టు మట్టిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించేశారు. దీంతో వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగితే ఈ బోనగట్టు గుండా నీరు పొలాల్లోకి చేరి వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితిని గతంలో నాయకులకు వివరించినా పట్టించుకున్న పాపాన పోలేదు. గత మూడు రోజుల క్రితం వంశధార నదిలో నీటి ప్రవాహం పెరగడంతో మరలా పొలాల్లోని వరద నీరు వచ్చి చేరింది. దీంతో పొన్నాం గ్రామస్తులు, రైతులు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ను కలసి తమ పరిస్థితిని వివరించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే కలెక్టర్ సంబంధిత శాఖాధికారులతో చర్చించి యుద్ధ ప్రాతిపధికన పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంబంధిత శాఖాధికారులు డ్రోన్లతో పరిస్థితిని సమీక్షించి భారీ వర్షాలను సైతం లెక్క చేయక పొన్నాం వద్ద ఉన్న బోనగట్టు వద్దకు చేరుకొని గండి పడిన ప్రాంతాన్ని ఆర్ డీఓ, సీఈవో, ఇంజినీర్లు పరిశీలించారు. హుటాహుటిన ప్రొక్లైనర్లతో బోనగట్టును 100 మీటర్ల పొడవు, నాలుగు మీటర్ల ఎత్తు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లతో మట్టిని తెచ్చి రాత్రీ పగలూ శ్రమించి గట్టును నిర్మించారు. వేసవిలో శాశ్వత పనులు చేపడతామని అధికారులు హామీనిచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. దీంతో వంశధార నదిలో 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నా వరద వచ్చే పరిస్థితి లేదని, ఇప్పుడు బోనగట్టు దానిని తట్టుకోగలదని గ్రామస్తులు చిరునవ్వుతో చెప్పారు. ప్రజల కష్టాలను తీర్చడం కోసం పనిచేసే నాయకుడు గొండు శంకర్ అని వారంతా ముక్త కంఠంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల యువత అధ్యక్షులు గురుగు లక్ష్మణ, పొన్నాం ఉప సర్పంచ్ వంకాయల ప్రకాష్, సీనియర్ టీడీపీ లీడర్ దుంగ ఆనందరావు, నీటి సంఘం మాజీ ఉపా ధ్యక్షులు గుండ అప్పలనాయుడు, మాజీ అధ్యక్షులు గురుగు నర్సింగరావు, నీలంశెట్టి తమ్మయ్య, రంది మార్కండేయులు, సేనాపతి వెంకట రావు, నీలంశెట్టి అప్పలరాజు, మజ్జి శ్రీనివాస రావు, బట్టేరు మాజీ సర్పంచ్ కర్రి ఆదన్న లతో గ్రామ పెద్దలు, కూటమి అభ్యర్థులు, రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు నెల జీతం విరాళం : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: తుఫాను తాకిడికి విలవిల లాడుతున్న విజయవాడ పరిసర ప్రాంత వరద బాధితులకు తన ఆగష్టు నెల వేతనాన్ని విరాళంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేస్తున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం ప్రకటించారు. వరద బాధిత ప్రాంతాలు కోలుకోవడానికి ముఖ్యమంత్రి రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారని, తన వంతు సహకారం అందజేయడం బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మానవత్వ విలువలతో ప్రతి ఒక్కరూ దాతృత్వం చూపించాల్సిన సమయం వచ్చిందని ప్రజలను కోరారు. ఆహోర్నిశలు బాధితుల సంక్షేమానికై కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు చేయాలని కోరారు.

ఎన్యూమరేషన్ వివరాలు 11వ తేదీకి అందజేయాలి

- సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : వర్షాలలో నష్టం వాటిల్లిన వివరాలను 11వ తేదీ నాటికి అందజేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీ రాజ్ (డిపిఓ, ఆర్డబ్ల్యుఎస్), డ్వామా, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, తదితరమైన శాఖల అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలుతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు వచ్చే ప్రతీ సారి కంట్రోల్ రూం ఫోన్ మార్చకుండా కంట్రోల్ రూంకు శాశ్వతంగా ఒక ఫోన్ నంబర్ ఏర్పాటు చేయాలని, ఇందుకు ఒక ఫోన్ కేటాయించాలని ఆదేశించారు. ఇచ్ఛాపురం దగ్గరలో ఒరిస్సాలో బగలబట్టి డ్యాం ఉందని అక్కడ నుండి ఓవర్ ఫ్లో వస్తుందని, అది కూడా తగ్గుముఖం పట్టినట్లు తహసీల్దార్ కలెక్టర్ కు వివరించారు. బహుదా నది నుండి వచ్చే నీరు తగ్గుతుందా, పెరుగుతుందా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇచ్ఛాపురం, సోంపేట, పోలాకి, జలుమూరు, ఆమదాలవలస, పొందూరు మండలాల్లో పంట పొలాల్లో నీరు నిలువ ఉందని, వర్షం లేనట్లైతే తగ్గుతుందని వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్ కలెక్టర్ కు వివరించారు. ఏ ప్రాంతంలో అయితే (చెరువులు, డ్యాంలు) నుండి నీరు వోవర్ ఫ్లో అయితే ఎఈ ఇరిగేషన్ విఆర్ఓ, పోలీసులకు సమాచారం అందించి రోడ్డు బ్లాక్ చేయాలని చెప్పారు. ఎక్కడైనా పునరావాస కేంద్రాలు, పాఠశాలలకు సంబంధించి డేమేజ్ జరిగితే తక్షణమే మరమ్మతు పనులు చేయాలని నిధులకు కొరత లేదన్నారు. హౌసింగ్, వ్యవసాయానికి ఏఫ్ వస్తుందని చెప్పారు. పశువుల మరణం, గృహాలు డేమేజ్, తదితరమైనవి సర్వే వివరాలు 11వ తేదీ నాటికి అందజేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ వివరాలు రేపటికే అందజేయాలని జెడి శ్రీధర్ ఎఓలకు సూచించారు. లిశానిటేషన్ పైలి వర్షాలు తగ్గిన నేపథ్యంలో ఎంపిడిఓలు దృష్టి సారించాలని ఆదేశించారు. శానిటరీ సిబ్బంది చాలకపోతే తెలియజేయాలన్నారు. ఎంపిడిఓలు ముందుగానే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని స్పష్టం చేశారు. సంతబొమ్మాళి మండలం శివరాంపురంలో తాగునీరు క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎంపిడిఓ శానిటేషన్ పై ముందుగా అక్కడి సిబ్బందితో సమావేశం నిర్వహించాలని చెప్పారు. అక్కడ ఉన్న తాగునీరు పరీక్షలు చేయాలన్నారు. పరీక్షలో నీరు పాజిటివ్ వస్తే ఆ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. లిఉపాధి హామీ పైలి ఎంపిడిఓలు ఉపాధి హామీ పథకాలకు సంబంధించి పనులు ఆపకుండా కొనసాగించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆపకూడదని స్పష్టం చేశారు. లిగృహ నిర్మాణాలనులి వేగవంతం చేయాలని ఎన్టీఆర్ గ్రామీణ హౌస్ లపై ఆరా తీశారు. మండలాల వారీగా సమీక్షించారు. శ్రీకాకుళం పట్టణంలో హౌసింగ్ ప్రోగ్రెస్ తక్కువగా ఉందని, ప్రత్యేక అధికారితో ఓసారి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెళియాపుట్టి హౌసింగ్ కు సంబంధించి బల్క్ గా ఇసుక కావాలని పెట్టారని అది ఏమయ్యిందని, సిమెంటు వచ్చిందా లేదా అని పిడిని అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాల వేగవంతం చేసి లక్ష్యాలను చేదించాలన్నారు. లిసీజనల్ వ్యాధులపైనలి సమీక్షించారు. మలేరియా, డెంగ్యూలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి కలెక్టర్ కు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా కేసులు వస్తే తక్షణమే అక్కడ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు ఎక్కడా నిలువ ఉండరాదని స్పష్టం చేశారు. కార్యాలయాలు, పాఠశాలలు, తదితరమైనవి గురువారం క్లీన్ చేయాలని, ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని చెప్పారు. వివిధ శాఖలకు సంబంధించిన లక్ష్యాలు, ప్రగతిని గూర్చి సిపిఓ లక్ష్మీ ప్రసన్న కలెక్టర్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. అప్పారావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, డ్వామా పీడీ చిట్టిరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌కు సన్మానం

విశాలాంధ్ర-పలాస : మండలం బ్రాహ్మణ తర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొయ్యల శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు కేంద్ర మంత్రి రామ్మోన్నాయుడు చేతుల మీదుగా సన్మానం పొందిన సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో సహో ఉపాధ్యాయులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వైద్య ఆరోగ్య శాఖ వారు హెచ్.ఐ.వి / ఎయిడ్స్, డ్రగ్స్ అబ్యూస్ అనే అంశం పై జిల్లా కేంద్రం లో గత నెల తొమ్మిదో తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పదో తరగతి విద్యార్థి బి.హేమంత్ ద్వితీయ స్థానం సాధించి ఐదు వేల రూపాయల నగదు బహుమతిని సాధించగా, సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో అక్కుపల్లి హైస్కూల్ లో.. ప్రాచీన జానపద కళారూపాలు మానవుని జీవితం పై వాటి ప్రభావం అనే అంశంపై జరిగిన నియోజకవర్గ స్థాయి వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన ఎస్.ప్రణతి మాకన్నపల్లి లో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా పదిహేను వందలు నగదు పురస్కారాన్ని అందుకోగా.. రాష్ట్ర జీవవైవిధ్య మండలి డివిజన్ స్థాయిలో కాశీబుగ్గ హైస్కూల్లో జీవవైవిధ్య సంరక్షణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన డిబేట్ లో ఎం. యస్వంత్, షార్ట్ ఫిల్మ్ లో బి. చార్మిల, పి. బాలకృష్ణ లు ప్రథమ స్థానం సాధించారు. వీరందరికి సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు గైడ్ టీచర్ గా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వి.రమణా రావు, సీనియర్ ఉపాధ్యాయులు అప్పన్న ఈశ్వరరావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది మధుబాబు, రమేష్, సుధాకుమారి, జనార్ధనరావు , పద్మ, చంద్రశేఖర్,శివప్రసాద్, ఈశ్వర్, యామిని, మెహర్ సుధ, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణ కుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మిబాయ్, విష్ణాచారి, కోటేశ్వరరావు, రవితేజ, తులసిరాణి పాల్గొన్నారు.

పది పరీక్షల మాధ్యమంపై గందరగోళం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర విద్యాశాఖ 2022లో 84, 85 ప్రభుత్వ ఉత్తర్వులను విడుదలచేస్తూ 1 నుం డి 10 తరగతుల వరకు సింగిల్ మాధ్య మం లో బోధించాలని ఆ జీ ఓ ల సారాం శం. అంతే కాక 2024-25 విద్యా సంవ త్సరానికి మార్చి 2025లో పదవ తరగ తి పరీక్షలు రాయు విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే పరీక్షలు రాయాలని కూడా పేర్కొంది.ఆ ఉత్తర్వులు మాతృ భాషా మాధ్యమానికి ఆటంకకరంగా ఉందని చెప్పి భాషాభిమానులైన గుంటు పల్లి శ్రీనివాస్ మరియు ఆంధ్రప్రదేశ్ వి ద్యా పరిరక్షణ కమిటీ పక్షాన డబ్బీరు రమేష్ పట్నాయక్ రాష్ట్ర హైకోర్టులో కేసు వేయడం జరిగింది. కేసు విచారణ ఇంకా న్యాయస్థానంలో కొనసాగుతూనే ఉంది. ఈ లోగా 2024 అసెంబ్లీ ఎన్నికలలో అధి కారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పక్షాన మానవ వనరుల శాఖా మంత్రి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఆంగ్ల మాధ్యమం తో పాటు మాతృ భాషా మాధ్యమాలను కూడా ప్రోత్సహిస్తామని ప్రకటన చేయ డం జరిగింది. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు భాషా మాధ్య మంపై ఒక స్పష్టమైన ఆదేశాలను జారీ చేయలేదు. ఫలితంగా మార్చి 2025లో పదవ తరగతి పరీక్షలు రాయదలచిన విద్యార్థులు ఏ మాధ్యమంలో చదువు కోవాలో, ఏ మాధ్యమంలో పది పరీక్షలు రాయాలో తెలియని అయోమయానికి గురి కావడం జరుగుతుంది. అంతేకాక ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాబడి 3 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు కూడా ఏ మాధ్యమంలో బోధించాలో తేల్చుకోలేని గందర గోళ పరిస్థితులకు గురి కావడం జరుగుతుంది. యూ డైస్ పోర్టల్ లో కూడా పదవ తరగతి చదు వుతున్న విద్యార్థులు ఏ మాధ్యమంలో విద్యనభ్యసిస్తున్నారో నమోదు చేయ దానికి భాషా మాధ్యమ సమస్య పరి ష్కారం కానందున సాంకేతికంగా విద్యా శాఖకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యుల నుండి విద్యార్థుల వివరాలను నమోదు చేయలేని ఒక సంకట పరిస్థితి ఏర్పడటం జరిగింది. ఇటువంటి పరిస్థి తుల్లో ఏ మాధ్యమంలో బోధన చేయాలో ఉపాధ్యాయులకు, ఏ మాధ్యమంలో పరీక్షలు వ్రాయాలు విద్యార్థులకు అంతుచి క్కని ప్రశ్నగా మారింది. విద్యాశాఖ ఉన్న తాధికారులు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో ఉంచుకొని మాధ్య మాలను ఏ క్రమంలో విద్యార్థులు నేర్చు కోవాలో, ఉపాధ్యాయులు బోధించారు స్పష్టమైన ఆదేశాలు అందించి 84, 85 ఉత్తర్వులను రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముంపులోనే పంటపొలాలు

ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-పొందూరు: అల్పపీడనంతో కురిసిన వర్షాలు తగుముఖం పట్టి వరదలు తగ్గినా మండలంలో చాలా గ్రామాలలో వరిపంట నీటిలోనే నానుతోంది. సోమవారం నుంచి వర్షాలు తగ్గినా రెల్లిగెడ్డలో నీరు ఉధృతంగానే పారుతోంది. దీంతో పొలాల్లో చేరిన నీరు ఇంకా పొలాల్లోనే ఉంది. దీంతో నాలుగురోజులుగా గోరింట, గోకర్ణపల్లి, లైదాం, తాడివలస, మొదలవలస, బొడ్డేపల్లి గ్రామాలలో వరిపంట ముంపులోనే ఉంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరినారు కుళ్ళిపోతే తీవ్రంగా నష్ట పోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దుర్గా ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని కుంచాలకురమయ్యపేటలోని దుర్గా ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మూసివేసి ఉన్న ఆలయ తలుపులకు ఉన్న తాళాలను పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు గర్భగుడిలోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో 6 కిలోల వెండి, ఒకటిన్నర తులాల బంగారం, అమ్మవారికి అలం కరించిన నగలు, పుస్తెలతాడును దొంగలు అపహరించుకు పోయారని ఆలయ ధర్మకర్త బొచ్చ నర్సింగరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని ఏఎస్ ఐ శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ సందర్శించి వివరాలను సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురపాలక సంఘంలో చెత్త తొలగింపు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘ పరి ధిలోని 23 వార్డుల్లో కాలవల్లో మురుగు ను యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నారు. వారం రోజులుగా సిల్ట్ తొలగింపును ఆరు బృందాలుగా పనులు చేపడుతున్నారు. శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్ తోపాటు మున్సిపల్ ఏఈ పనులు పరిరక్షణ చేస్తున్నారు. మంగళవారం పూజారిపేట, కంచ్రివీధి ఎమ్మార్వో ఆఫీస్ దరి, ప్రాంతాల్లో కాలవల్లోని చెత్త ను తొలగించారు. అది ఆరిన తర్వాత డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. ప్ర ధాన రహదారి కోర్టు ఆవరణలో కమిష నర్ పూజారి బాలాజీ ప్రసాద్ పనులను పరిశీలించారు. ఇటీవల ఎమ్మెల్యే కూన రవికుమార్ మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను తొలగించేందుకు 30 లక్షల నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతితో ఆముదాలవలస కేటాయించారు. ఆ మొత్తాలను టెండ ర్ల ద్వారా పనులు చేపడుతున్నారు. స్థానికంగా ఉండే నేతల ఆధ్వర్యంలో ఈ పనులు సజావుగా జరుగుతున్నాయి. ఎమ్మార్వో ఆఫీస్ దరలో జీడి ప్రసాద్, సాయి నగర్ కొత్తకోట వారి వీధి ప్రాంతా ల్లో తమ్మినేని విద్యాసాగర్, పాతిన వాని పేట, పాలపోలం గుడి ప్రాంతాల్లో పి వెంక ట రమణలు పనులు దగ్గరుండి సిబ్బంది తో చేయిస్తున్నారు. ఇదిలాఉండగా ప్రధాన రహదారి డ్రైనేజీలను క్లీన్ చేసేం దుకు ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదు. ఈ పనుల ప్రతిపాదన ఎమ్మెల్యే దగ్గరుండి నాయకుడిని ప్రకటిస్తే తప్ప పనులు జరిగేలా లేవు. అందుకు ప్రధాన కారణం కాలవలు ఫుట్పాత్తులు మూసు కుపోవటం అని తెలుస్తుంది. వాటిని తెలిస్తే వ్యాపారులతో మాట పడవలసి వస్తుందని నాయకులు వెనుకంచి వేస్తు న్నట్లు పట్టణ వ్యాపారంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా స్థానిక సం స్థలు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కొంతమంది నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏది ఏమైనా టెండర్ దక్కించుకున్న గుత్తేదారు ఈ పనులను పూర్తి చేయవలసి ఉంది.

ఉపాధి కల్పన లక్ష్యంగా జాబ్ మేలాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఐటీఐ అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకరరావు తెలిపారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్మేళాలో ఆయన మాట్లాడుతూ ఐటీఐ ఉత్తీర్ణులైన యువతకు ఉపాధి కల్పన కోసం ఎప్పటికప్పుడు జాబ్మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్మేళాకు 119 మంది హాజరుకాగా వీరిలో 47 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్మెంటు ఆఫీసర్ ఎం. వంశీకృష్ణ, ఐటీఐ సీనియర్ ట్రైనింగ్ ఆఫీసర్ బి. కామేశ్వరరావు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై చేతివాటం ప్రదర్శించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలో ఉన్న బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఉదయపురం మోక్షిత్ అనే విద్యార్థి పై ఉపాధ్యాయుడు మంగళవారం చేతివాటం ప్రదర్శించాడు. విద్యార్థి తనకిచ్చిన హోంవర్క్ చేయలేదని పాఠశాల ఉపాధ్యాయుడు పల్లి వేణుగోపాల్ విచక్షణ రహితంగా కొట్టినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల అనంతరం విద్యార్థి తిరిగి ఇంటికి వెళ్లిన సమయంలో విద్యార్థి ఒంటిపై గాయాలు ఉండడాన్ని తల్లిదండ్రులు గమనించారు. ఈ ఘటనపై ఉపాధ్యాయునికి తల్లిదండ్రులు అడగగా ఆయన దురుసుగా ప్రయత్నించడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఆశ్రయించారు. ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని తల్లిదండ్రులు తెలిపారు.

వరద బాధితులకు విరాళాల సేకరణలో చిన్నారులు

విశాలాంధ్ర-పొందూరు: వరదబాదితులకు విరాళాల సేకరణలో బాష్యం విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు. విజయవాడ వరదబాదితులకు విరాళాలు సేకరించేందుకు భాష్యం విద్యాసంస్థలు నిర్ణయించాయి. విరాళాలసేకరణకు విద్యార్థులు ముందుకు వచ్చారు 5 వ తరగతి విద్యార్థిని పి. లోక్షిత రూ.10 వేలు, హర్షవర్ధన్ రూ 6,320, 4 వ తరగతి విద్యార్థిని కోమలి, రూ 6 వేలు విరాళాలను సేకరించారు. సేకరించిన విరాళాలను ప్రిన్సి పాల్ టి. సుబ్రహ్మణ్యంకు అందజేస్తారు. బారీగా విరాళాలు సేకరించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

రైతుల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20 వేలు రైతులకు అందించాలని, పెండింగులో ఉన్న ప్రాజెక్ట్ లు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాశీబుగ్గ సంత మైదానంలో గల సచివాలయం అధికారులకు రైతు సంఘాల నాయకులు టి ఆజయకుమార్, యం రామారావు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు కూడా రైతులకు అందించే అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని, రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, తెలంగాణ మాదిరి 2 లక్షల వరకూ రైతు రుణాలు మాఫీ చేయాలని కోరారు. విధ్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఆపాలని, దీనివల్ల విధ్యుత్ సబ్సిడీ అందకుండా పోతుంది అని తెలిపారు. ఆధాని, అంబాని లాబాల కోసం ప్రజల నెత్తిన భారం మోపడం సరికాదని చెప్పారు. ప్రభుత్వం రైతు అనుకూల విధానాలు అవాలంబించాలని కోరారు. కార్యక్రమంలో టి.సింహాద్రి, టి.గణపతి, డి శ్రీనివాస్, ఎన్ గణపతి, దాలమ్మ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి విఘాతం కలిగిస్తే చర్యలు

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: పర్యావరణానికి విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ పాలకుడు కొండలను గుండు చేసేసి పచ్చదనం లేకుండా చేశారని దుయ్యబట్టారు. కొండలను గుల్ల చేసి, అక్రమంగా కంకర తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అక్రమాలకు వినియోగించిన వాహనాలను సీజ్ చేయాలన్నారు. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

గెడ్డవానిపేటలో వంశధార నదిని పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని చోడవరం పంచాయితీ గెడ్డవానిపేట, కొబగాం పంచాయితీ వెంకటాపురం గ్రామాల సమీపంలో వున్న వంశధార నదిని మంగళవారం తహశీల్దార్, టి.సత్యన్నారాయణ సందర్శించారు. ఈ సంధర్బంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ వంశధార నదికి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు భారీగా వస్తుందని వంశధార అధికారులు తెలియచేశారని తెలిపారు. ఈ విషయమై గ్రామస్తులు రాత్రి వేళల్లో అప్రమత్తంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ, లోకేష్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రులు పూజలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలో పద్దావీధి ఇలిసిపురం లో నరసింహ అవతారంలో గణేష్ డు కొలువుతీరాడు. యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నామని అలాగే నవరాత్రులు భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కమిటీ సభ్యులు అలిగి కిరణ్, చరణ్, మధు, గణేష్, సాయి, రవి, విజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

వీధులలో ఆకట్టుకున్న దీపాలంకరణ

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ-7లో రాత్రి దీపాలంకరణ ఆకట్టుకుంది. వినాయకచవితి ఉత్సవాల నేపథ్యంలో ఓంకారం, శివలింగాకారంలో దీపాలంకరణ చేపట్టారు. వీధి మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి ప్రత్యేక కుంకుమ పూజలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి రాత్రి దీపాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

నిరసనగా కార్మిక, రైతు సంఘాల రాస్తారోకో

విశాలాంధ్ర-పలాస: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు విడనాడి, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలోనే నడపాలని పలువురు వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, రైతు సంఘాల పిలుపు మేరకు మంగళవారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద ఆయా సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఎన్ గణపతి (సీఐటీయూ),సి హెచ్ వేణుగోపాల్ (ఏపి రైతుసంఘం), టి ఆజయకుమార్, (ఏఐకేఎంఎస్),డి శ్రీనివాస్ (ఏఐసీసీటీయూ), యం రామారావు (ఏఐకేఎం), టి సన్యాసిరావు, (ఏఐఆర్ఎల్ఏ) తదితరులు మాట్లాడుతూ అనేక మంది త్యాగాలతో 33 వేల ఎకరాల భూమి సమాకూర్చి, 32 మంది బలిదానం తో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. కార్పొరేట్ల కనుసన్నలలో నడుస్తున్న మోడీ ఉక్కు పరిశ్రమ అమ్మేయడానికే నిర్ణయించడం ఎవరి ప్రయోజనం కోసమో తేల్చాలని డిమాండ్ చేశారు. విభజన చట్టం అమలు చేయకుండా ఎ.పి ని మోసం చేసిన మోడీ రాష్ట్రానికే తలమాణికమైన విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా అమ్మేస్తామంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఐదు వేలకోట్లు పెట్టుబడి పెడితే యాభై ఎనిమిది వేల కోట్లు ప్రభుత్వానికి ఉక్కు పరిశ్రమ డివిడెంట్లు రూపంలో అందించిందని అన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించకుండా నష్టాలలోకి నెట్టేసి అమ్మేయాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెనక్కి తగ్గి ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ ఉక్కును అమ్మితే ఆపించాలని, లేదంటే రాష్ట్ర ప్రయోజనాలు దృష్ట్యా రాష్ట్రమే కొనుగోలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సమర్థించడం మానేసి రాష్ట్ర ప్రయోజనాలు కోసం కేంద్రం పై పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పి నాగేశ్వరరావు, ఎన్ ఢిల్లేశ్వరి, జి వాసుదేవరావు, కె దుష్యంతు, టి సింహాద్రి, బి శశిరేఖ, స్వాతి, పుణ్యావతి, సాయమ్మ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

అధిక ధర పలికిన వినాయక లడ్డు ప్రసాదం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జగతి గ్రామం లో గల పెద్దవీధి శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వినాయక ప్రసాదంగా ఉంచిన లడ్డూ ను వేలం పాట చేపట్టారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన రఘుపాత్రుని నికిత,సిరి,రమేష్, ధనలక్ష్మి కుటుంబ సభ్యులు 12,151 వేల రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీతారామమూర్తి నాయుడు, జోగయ్య, భావన చంద్రశేఖర్, శమల్ల కేశవరావు, పూడి జగదీష్, పోల్లాయి ఈశ్వరరావు, లమ్మత తవిటయ్య, ఆర్. శ్రీనివాస్ రావు,వెంకటేష్,ఎం ముఖేష్,ధనుంజయ్ రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలో గల బెజ్జిపుట్టుగ నాయుడుగారి వీధిలో సంపత్ వినాయక పూజా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించి మంగళవారం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినాయకునికి నైవేద్యంగా ఉంచిన లడ్డును కమిటీ వారు వేలంపాట చేపట్టారు. ఈ సందర్భంగా కే.కొత్తూరు గ్రామానికి చెందిన బెందాళం లక్ష్మీపతి, అభయాంబిక, ఆదిత్య వర్ధన్,వివేకవర్ధన్ కుటుంబ సభ్యులు మూడు వేల నూట ఒక రూపాయి కి సొంతం చేసుకున్నారు. లడ్డు ప్రసాదం ను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనసూయమ్మ, పీవీఎస్ రాంబాబు, సుప్రియ, రవిరాజ్యలక్ష్మి, శ్రీదేవి, జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-పొందూరు: మండలంలోని తాడివలస పంచాయతీ గంద్రేడు, మండల కేంద్రమైన పొందూరు మేజరు పంచాయతీ పొందూరులో మంగళవారం తాడివలస పీహెచ్ సి ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు విజయవంతంగా నిర్వహించారు. ఇటీవల వర్షాలు కారణంగా విష జ్వరాలు, డయేరియా వ్యాధులు ప్రభల కుండా చూసేందుకు ముమ్మరంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. స్థానిక రామ్మూర్తి నాయుడు వీధులో నిర్వహించిన ప్రత్యేక శిబిరం లో రోగుల భారీగా చేరి పరీక్షలు చేయించుకున్నారు. జ్వరం చూపిన రోగుల నుండి రక్త నమూనాలను సేకరించారు. రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వైద్యులు సూచనలు అందించారు. కలుషితమైన నీరు వాడకుండా చూసుకోవాలని కోరారు. కాచిన వేడి నీళ్ళు మాత్రమే సేవించాలని సలహాలు అందించారు.ఉన్నతాధికారుల ఉదేశాలమేరకు పొందూరులో డాక్టర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గంద్రేడులో డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహిం చారు. ప్రస్తుత వర్ష భావ పరిస్థితుల దృశ్య వైద్యులే ముందుకు వచ్చి వైద్య సేవలు అందించడం పట్ల ఆయా గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ శిబిర విజయవంతనికి ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది అద్భుతమైన సేవలు అందించారు.

ప్రైవేట్ పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్‌లో చేర్చాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్కూల్ కాంప్లెక్స్‌లకు దగ్గరలో వున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి, ఆ పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్ నందు విలీనం చేయాలని మండల విద్యాశాఖ అధికారి, దాలినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఎం.ఈ.వో కార్యాలయం నందు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.ఎం.టిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం.ఈ.వో, దాలినాయుడు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ రీ-ఆర్గనైజేషన్‌లో భాగంగా పాపులేషన్ ప్రాతిపదికగా ప్రతీ స్కూల్ కాంప్లెక్స్‌నకు స్కూల్ పంపిణీ జరగాలన్నారు. అలాగే ప్రతీ ప్రభుత్వ పాఠశలలను స్కూల్‌కాంప్లెక్స్ పరిధిలో చేర్చాలన్నారు. అన్ని స్కూల్ కాంప్లెక్స్‌లకు పాఠశాలలు సంఖ్య సమానంగా ఉండే విధంగా కృషి చేయాలని, అలాగే స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి బలోపేతం చేయుటకు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో, ఉప్పాడ శాంతారావు, స్కూల్‌కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

విశాలాంధ్ర-కవిటి: ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని ఈ ఈ (పి ఆర్ ఐ) టెక్కలి ఏ సూర్య ప్రకాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఇంజనీరింగ్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మొక్కలు మానవ మనుగడకు ఎంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, పి ఆర్ ఐ ఏ ఈ ఈ పి ప్రవీణ్ కుమార్, హౌసింగ్ ఏఈ సాయి, ఏపీవో టి. మోహనరావు, టి ఏ లు, ఈ ఏ ఎస్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారవకోటలో భారీ అన్న ప్రసాదం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట కరణం మరియు బ్రాహ్మణ వీధి సంయుక్తంగా నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో భాగంగా మంగళవారం మండపం ప్రాంగణంలో భారీ అన్న ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికార పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్ ఆయన అనుచరులు అభిమానులు పాల్గొన్నారు. 12 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం రెండున్నర గంటల వరకు ఘనంగా జరిగింది. యువకులందరూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేశారు. మాజీ ఎంపీటీసీలు కోన వెంకటేశ్వర్లు జానకి లక్షణరావు పలువురు ఉపాధ్యాయులు కళాశాల హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్యంపై అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

విశాలాంధ్ర-పొందూరు : పారిశుద్యంపై పంచాయతీ కార్యదర్శులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని శ్రీకాకుళం డిఎల్పివో గోపిబాల హెచ్చరించారు. మేజరు పంచాయతీ పొందూరులో ముమ్మరంగా నిర్వహిస్తున్న పారిశుధ్యపనులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు పారిశు ధ్యపనులను స్పెషల్ డ్రైవ్లో నిర్వహిస్తున్నామన్నారు. వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్యపనులు క్లోరినేషన్ సాగింగ్ పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.లక్ష్మి, టీడీపీ నాయకులు చిగిలిపల్లి రామ్మోహన్, అనకాపల్లి శ్రీరంగనాయకులు (చినరంగ) ఈవోఆర్డి పి. సింహాచలం, ఈవో కె. మోహన్ బాబు పాల్గొన్నారు.